అడల్ట్స్ ఓన్లీ కథ



# చెక్

ముచ్చర్ల రజనీ శకుంతల

అలవోకగా కదిలి, అప్రయత్నంగా పైట చెదిరి, ముగ్ధ మనోహరమైన, ముద్దు సింగారమైన ఆమె అందాల ముందు, అతని బ్రహ్మచర్యానికి చెక్. అ...ప్రయత్నంగా అలా ఆమెను చుట్టే, కౌగిలిలో బిగపట్టే, ఉచ్ఛ్వాస నిశ్వాసాలను నిశ్వాసించిన అతని రొమాంటిక్ థెరపి ముందు ...ఆమె కన్యత్వానికి చెక్.

అతను ఘోటక బ్రహ్మచారి. ఆమె కర్కోటక బ్రహ్మచారిణి. వాళ్ళిద్దరి బ్రహ్మచర్యానికి.. పెళ్ళితో చెక్.

★ ★ ★

ఒక్క క్షణం ఆమె వంక చూసి చిన్న కలవరానికి లోనయ్యాడు ముప్పయి ఆరేళ్ళ గోపీనాధ్. ఫిజియోథెరపిస్ట్‌గా అతనికి మంచి పేరుంది. ఎప్పుడూ గంభీరంగా వుండే అతనిలో ఓ ఇంట్రావర్ట్ దాగి వున్నాడని, అతడిని తెలిసిన సన్నిహితులు అంటూ వుంటారు. ఇంకా పెళ్ళి కాలేదు.

''ఎక్స్‌క్యూజ్‌మీ...''

ఆమె పేరు గోపిక. వయసు ముప్పయి వరకూ వుంటుంది. థర్టీ ప్లస్‌లో వున్నా, ఆమెకింకా పెళ్ళి కాలేదు. ఆమె పెళ్ళి చేసుకోకపోవడమే అందుకు కారణం తప్ప, ఆమెను పెళ్ళాడేందుకు ఎవ్వరూ రాకపోవడం కాదు. అందంగా వుంటుంది. ఆమె అందానికి కళ్ళజోడు మరింత అందాన్ని సంతరించి పెట్టినట్టు అనిపిస్తుంది.


గోపీనాధ్ ఆమె పిలుపు విని, ఆలోచనల్లో నుంచి తేరుకున్నాడు. ఆమెనెక్కడో, ఎప్పుడో చూసిన గుర్తు...కానీ, అతనికి గుర్తురావడం లేదు. ఆమె తన పేషంటా? క్లాస్‌మేటా? ఊహూ.

''హలో..మిస్టర్ గోపీనాధ్ మీరే కదా..'' ఆమె ఈసారి కాస్త అసహనంగా అడిగింది.

''యస్..'' అన్నాడు గోపీనాధ్.

''ఫిజియోథెరపీ కోసం వచ్చాను..'' అంది ముక్తసరిగా. ''డాక్టర్ మిత్ర రిఫర్ చేసారు''

''ఓహ్..'' అంటూ ఒక్క క్షణం ఆమె యిచ్చిన రిపోర్ట్స్ చూస్తున్నట్టు నటిస్తూనే ఆమె వంకే చూడసాగాడు.





ఆమె వయసు థర్టీ ప్లస్ అయినా, ఆమెను చూస్తోంటే మిస్సందాలు, ప్రౌఢందాలు మిక్స్ అయి, మిస్సయిన అందాలేవీ ఆమెలో మిస్సవ్వలేదని తెలుస్తోంది.

★ ★ ★

''ఇదిగో ఈ చేయి..ఇలా..ఇలా పెట్టాలి..''

ప్రయత్నమో, అప్రయత్నమో..ఆమె సుకుమారమైన కుడిచేయి, అతని కుడిచేతిలో బిగుసుకుంది.

సుతిమెత్తని ఆ చేతివ్రేళ్ళు...అతని బ్రహ్మచర్యపు కుదుళ్ళకు తగిలి...అతని బ్రహ్మచర్యాన్ని పెకలించే ప్రయత్నం చేస్తున్నాయి.

★ ★ ★

''ఏంటీ..మీ దగ్గరికి వచ్చే వాళ్ళందరికీ ఫిజియోథెరపీ ఇలానే చేస్తారా?''

మూడవరోజు కూడా వచ్చి అడిగింది. అప్పటికే వాళ్ళిద్దరి మధ్యా కాస్త చనువు పెరిగింది.

''నేను ఘోటక బ్రహ్మచారిని'' అన్నాడతను.

''అఫ్‌కోర్స్..నేను కర్కోటక బ్రహ్మచారిణిని..'' అని

''ప్రేమ...పెళ్ళికీ, నాకూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ జపించే శాంతి మంత్రానికీ, చేతలకూ వున్నంత తేడా వుంటుంది'' గోపిక చెప్పింది.

''...నాదీ సేమ్ ఫీలింగ్..'' అన్నాడు ఆమె ఎక్సర్‌సైజులు ఎలా చేయాలో చెబుతూ.

''ఇలా ఎక్సర్‌సైజులు చేస్తే నా ప్రాబ్లెం క్లియర్ అవుతుందా?'' అడిగింది గోపిక.

★ ★ ★

''వెన్నెల రాత్రి...

వెచ్చని కౌగిలి...

మల్లెపూల కాంబినేషన్, మత్తెక్కించే రొమాంటిక్ మూడ్స్ కోపరేషన్..ఎంత బావుంటుందో కదా..సరసమైన కథలో రాస్తారు కదూ...రైటర్స్ అలాగే వుంటారు కదూ...''

''కథలో రాస్తారని రైటర్స్‌ని అలా వూహించుకోవద్దు. అందమైన ప్రపంచాన్ని పాఠకుల ఊహల్లో ప్రాణం పోసే వాళ్ళే రైటర్స్..అందరి తలరాతలను బ్రహ్మదేవుడు రాస్తే, దంపతుల మధ్య మధురోహలను రాసే ఛాయిస్ రతీమన్మధులకు యిచ్చాడట బ్రహ్మ.

బద్ధకించిన రతీమన్మధులు, మిస్సయిన దంపతుల మధురోహలను గుర్తుచేయమని, సరసమైన కథలు రాసే రైటర్స్‌ని రిక్వెస్ట్ చేసాడు. రైటర్స్ అందమైన మధురోహలను మధురమైన మృదువైన రోమాంచిత కథలుగా రాస్తున్నారు. ఒక విధంగా బ్రహ్మ మనుషులను సృష్టిస్తే.., ఈ రైటర్స్ పాత్రలను సృష్టిస్తున్నారు. మధురోహలను ప్రోది చేస్తు

## మాటకారి

సినిమారంగంలోకి వచ్చాక మాటలు బాగా నేర్చుకుంటూ ఉంటారు భామలు. ఇప్పుడు దీపల్‌షా కూడా మాటకారిగా మారిపోయింది. హెచ్‌బిఓలో ఆమె నటించిన సినిమా ప్రీమియర్‌కి సంబంధించిన డిస్కషన్ వేడిగా సాగిందిట. 'నా గురించి నాకు తెలుసు. నేను నటించిన సినిమాలు చూస్తే నా వ్యక్తిత్వం మీకు అవగతం అవుతుంది. మంచి చిత్రాల్లో నటించి అందర్నీ మెప్పించాలని నా కోరిక. ఆ కోరిక ఇప్పుడిప్పుడే నెరవేరుతోంది' అంటోంది దీపల్‌షా. మొత్తానికి ఈ చిలక మాటలు బాగానే నేర్చిందన్నమాట.

న్నారు. రొమాన్స్ రాసే రైటర్స్‌ని రొమాంటిక్ దృష్టితో చూడొద్దు... అడ్మయిరింగ్‌గా చూడాలి. అంతే'' తర్జనితో అతని నుదురు మీద వార్నింగ్ సిగ్నేచర్ చేస్తున్నట్టు అంది గోపిక.

ఆమెనలాగే దగ్గరకు లాక్కున్నాడు అతను.

ఆమె నడుం ఒంపు అతని పెదవులకు చిరుమజిలీ అయింది. అతని మనసు, ఆమె శరీరానికి రొమాంటిక్ థెరపీ చేస్తోంది. ఆమె చదివిన సైకాలజీ, అతన్ని స్టడీ చేస్తోంది.

శబ్దం కన్నా నిశ్శబ్దం చాలా ఉద్వేగంగా వుంది.

ఆమె థెరపీ పేరుతో అతని పాలిట మాగ్నెట్ అయింది. అతను ఆమె సైకాలజీ ట్రీట్‌మెంట్‌తో ఆమె పాలిటనాథుడే అయ్యాడు. గోపికానాధుడు అయ్యాడు.

★★★

ఫస్ట్ నైట్..

షరా మామూలే...

అగరొత్తులు, మల్లెల పరిమళాలు...స్వీట్సూ, పాలగ్లాసూ, తెల్ల చీరా.. అన్నీ క్వయిట్ నేమరల్లే..

ఆమె తలపులన్నీ వలపుల ఆలోచనలే.

అతనామెకోసమే ఎదురుచూస్తున్నాడు.

★★★

''అబ్బ..నీ కోసం గంట నుంచీ ఎదురుచూస్తున్నాను. విరహంతో గ్యాస్‌మీద మరిగే నీరులా వుంది బాడీ''

''మీకు పోలికలు రావు...అదే తిలక్ అయితే ఏమనేవాడో తెలుసా..''

''నువ్వా సైకాలజీ చదివావు. భావుకత్వాన్ని చదివావు. నాకా తిలక్‌లు అర్థం కారు..''

''కానీ, నాకు మీరు అర్థమవుతారు. మీరిప్పుడు గోపీలోలురు..అదే గోపీనాథులు.. నాథా అంటే పతి...భర్త..నాథుడు..అని అర్థమట. ఈ గోపికకు ఆల్ ఇన్ వన్ మీరే... అందుకే గోపికానాథులు..గోపీనాథులు...'' అంది.

అతను మాట్లాడలేదు. అది మాటల సమయం కాదని తెలుసు.

★★★

ఇద్దరిమధ్యా కోరికల జ్వాల జ్వలనమైంది. ప్రజ్వలమైంది. కాంక్షాభరితమైన శరీరాలు..అనచ్ఛాధాలై..పొరపొచ్చాలు లేని శృంగార యుద్ధానికి ఆయత్తమవుతున్నాయి. సృష్టి నియమాన్ని కొనసాగిస్తున్నాయి.

ఆమె కఠోర బ్రహ్మచర్యానికి అతను చెక్ చెప్పాడు. అతని ఘోటక బ్రహ్మచర్యానికి ఆమె చెక్ చెప్పింది.

అతనామె హృదయభాగమ్మీద అలుముకున్న స్వేదాన్ని, తన పెదవులతో తుడిచేసాడు.

అతని నడుము ఆమెకు ఆసరాగా మారింది.

ఆమె శరీరం అతనికి నులివెచ్చని పానుపే అయింది. రెండు ఉద్వేగాల మధ్య ఒక తృప్తి సాకారమైంది.

రెండు ఉచ్ఛ్వాస, నిశ్వాసాల మధ్య ఒక అనుభవం ఆవిష్కారమైంది.

రెండు శరీరాల మధ్య ఒక కాంక్ష దీర్ఘంగా విశ్వసించి, అనుభవం నుంచి అనుభూతి వరకూ పయనించింది. కోరికలోని వెచ్చదనాన్ని స్పృశించింది.

★★★

మూడో రాత్రి ముచ్చట ముగిసేక, బిడియాలన్నీ సడిలేక చెప్పింది గోపిక, గోపీనాధుడితో.

''ఇంకెప్పుడూ అమ్మాయిలకు ఫిజియోథెరపీ చేయకు..నేర్పించకు..''

''సారీ మేడమ్...నీ ఫిజిక్కుకు చేసిన థెరపీ ఎక్స్‌క్లూజివ్. తమర్ని మిసెస్‌ని చేసుకోవాలని డిసైడయ్యేకే... లవ్ థెరపీ మొదలెట్టా...'' ఉక్రోషంగా అన్నాడు. ఆమె పొట్టమీద పెదవులానుస్తూ.

''ఆ మాత్రం తెలుసు కాబట్టే.. మీ సైకాలజీ చదివేకే...మీతో థెరపీ చేయించుకున్నాను'' అంది అతడ్ని మంచం మీదికి లాగుతూ.

''అబ్బ...నడుం విరుగుతుంది''


''మీ ఫిజిక్కుకి థెరపీ చేయడానికి నేను రెడీ'' అంది.

★★★

'సారీ గోపికా..పదేళ్ళ క్రితం...పెళ్ళి అంటే ఆసక్తి లేక...నువ్వు నచ్చలేదని చెప్పాను. అప్పుడే ఓ.కె. అని వుంటే...ఇప్పుడెన్ని అనుభవాలు నా గుండె బ్యాంకు ఖాతాలో డిపాజిట్స్ అయివుండేవో...' అనుకున్నాడు గోపీనాథ్...తనను గోపిక గుర్తించలేదనే నమ్ముతూ.

'గాడ్ ఈజ్ గ్రేట్..పదేళ్ళక్రితం..పెళ్ళిచూపుల్లో నన్ను చూసి నచ్చలేదని మొహమ్మీదే చెప్పినట్టు కంప్యూటర్ మొహమ్మీద (స్క్రీన్) మీద చెప్పేసావు. అప్పుడే ఆ కోపంలో, టెన్షన్‌లో స్పాండిలైటిస్ ఎటాకై..ఇలా పెరిగిపోయింది. యాక్సిడెంటల్‌గా నీ దగ్గరికే ఫిజియోథెరపీ కోసం వచ్చాను. స్వీట్ రివెంజ్ తీర్చుకున్నాను. నీ బ్రహ్మచర్యానికి, నా టెన్షన్‌కు చెక్ చెప్పాను. మీరు నన్ను గుర్తించలేదు..' అనుకుంది గోపిక..మిసెస్ గోపికానాథ్..దట్సిట్.

ఆవిధంగా ఒకరి బ్రహ్మచర్యానికి మరొకరు 'చెక్' చెప్పుకున్నారు. అనుభవాలకు-అనుభూతులకూ వెల్‌కమ్ చెప్పుకున్నారు. హేవ్ ఏ నైస్‌డే..విష్ దెమ్ హేపీ అండ్ స్వీట్ మెమొరీస్. ☆



## ఐస్ ముచ్చట్లు

**చెంపకు చారడేసి కళ్ళున్న ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ కొత్త విషయాల గురించి ఆలోచిస్తుంది. ప్రస్తుతం జెపి దత్తా కొత్త చిత్రం ఉమ్‌రావ్ జాన్ షూటింగ్ కోసం జైపూర్ వచ్చిన ఈ భామ జైపూర్ అందాలకి ముగ్ధురాలైపోతోంది. 'జైపూర్ నాకు చాలా ఇష్టమైన ప్రాంతం. ఇక్కడి సంస్కృతి నాకెంతో నచ్చింది. అందుకే బిందీలతో నా అందానికి మెరుగులు దిద్దుకుంటున్నాను. ఈ నగరంలాగే ఈ చిత్రం కూడా అందరికీ నచ్చుతుంది' అంటోంది ఐస్.**